నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

సోమవారం 16 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 16, 2023 | KHAMMAM | పేజీలు : 12 PAGES










## గులాబీ వరాలు

లోపలి పేజీల్లో..

# సంబురాల్లో జనాలు

- బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో ప్రజల్లో ఆనందం
- జిల్లావ్యాప్తంగా ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు
- పటాకులు కాల్చి.. స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు
- హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు జై కొట్టిన లబ్ధిదారులు

శాసనసభ ఎన్నికల దృష్ట్యా బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలపై వరాల జల్లు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో ఆదివారం బీ ఫారాలు ఇవ్వడంతోపాటు మేనిఫెస్టోను ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రకటించిన మేనిఫెస్టో మరింత ఊరట నిచ్చిందని లబ్ధిదారులు ఆనందపడుతున్నారు. ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలిపిన ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించే విధంగా మేనిఫెస్టోను రూపొందించడంపై ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేయడంతోపాటు ముక్తకంఠంతో సీఎం కేసీఆర్‌కు జై కొడుతున్నారు. పథకాల ప్రదాత, వరాల నేత అంటూ మెచ్చుకున్నారు. అలాగే తమ నియోజకవర్గ అభ్యర్థులు సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీఫామ్ తీసుకోవడంపై సంతోషం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.

**- ఖమ్మం, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

### ప్రజల ఆశలకు అనుగుణంగా



సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉంది. అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా మేనిఫెస్టో ప్రకటించారు. రాష్ట్రంలో పేదలందరికీ రూ.5లక్షల బీమా, సన్న బియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెలా రూ.3వేలు వంటి పథకాలు మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షణీయం.

– నర్సింహారావు, సత్తుపల్లి



కల్లూరు : సంబురాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

## బరిలోకి బీఆర్‌ఎస్ అభ్యర్థులు

- పార్టీ అధినేత కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫారాలు
- అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జులకు దిశానిర్దేశం
- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నయా జోష్
- ఇక ప్రచార పర్వంలోకి గులాబీ దళం

మధ్య పేజీల్లో..




సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫారం అందుకుంటున్న ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

లోపలి పేజీల్లో..

### పంకజవాసినీ..

## ఆదిలక్ష్మీ నమోస్తుతే

భద్రాద్రి రామాలయ సన్నిధిలో శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాలు షురూ

తొలిరోజు ఆదిలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మ

అమ్మవారికి పంచామృతాభిషేకాలు

నేడు సంతానలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం



ఆదిలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న లక్ష్మీ తాయారమ్మ వారు